# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 17 డిసెంబరు, 2025 | పేజీలు : 06


## ఎన్నికల పండుగ...స్టేషన్లు, బస్టాండ్‌లు కళ కళ



**ప్రజాపక్షం/నెక్కొండ:**మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికలు గ్రామాలను మాత్రమే కాదు.. రైల్వే స్టేషన్లు, బస్టాండ్లను కూడా పండగ వాతావరణంలో నింపుతున్నాయి. బతుకుదెరువు కోసం పట్టణాలకు వలస వెళ్ళిన ఓటర్ల అడ్రస్ ఇప్పుడు ఓటే. ఓటేస్తే చార్జీలు..అదనంగా కాస్త ఖర్చులు అంటూ అభ్యర్థులు వరుసలో నిలుస్తుండడంతో కొందరు ఓటర్లు రెండు కాదు.. మూడు పార్టీల డబ్బులు తీసుకొని ఎన్నికల మల్టీ ట్యాలెంట్ చూపిస్తున్నారు. దీనికి తోడు ఓటు హక్కు పేరుతో ప్రభుత్వ ప్రయివేట్ కార్యాలయాల నుండి సెలవులు మంజూరు కావడంతో, మొత్తం కుటుంబాలతో కలిసి గ్రామాల వైపు ప్రయాణం మొదలైంది. ఫలితంగా రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు ఆటో స్టాండ్లు కిటకిటలాడుతున్నాయి. ఎన్నికల సందడి ఎక్కడంటే..గ్రామాల కంటే ముందే స్టేషన్లు, బస్టాండ్ల దగ్గరే కనిపిస్తోంది.

# తుది అంకానికి పల్లెపోరు



అందరి చూపు 'బుధవారం'పైనే.. పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది.. ఏర్పాట్లు పూర్తయ్యాయి.. జనగామ, జయశంకర్, వరంగల్, మెదక్, సంగారెడ్డి, హనుమకొండ, వజేడు జిల్లాల్లో అధికారులు, పోలీసు సిబ్బంది ఇప్పటికే ఎన్నికల విధుల్లో నిమగ్నమయ్యారు.. పోలింగ్ సామాగ్రితో తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు..









## నిష్పక్షపాతంగా ఎన్నికలు



జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/కాటారం:**ఎన్నికలు నిష్పక్షపాతంగా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని బిఎల్‌ఎం గార్డెన్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ మెటీరియల్,రిసిప్షన్ కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మెటీరియల్ పరిశీలిస్తున్న పిఓ,ఓపిఓలతో పోలింగ్ సామాగ్రిని సిబ్బంది పూర్తి జాగ్రత్తగా పరిశీలించకోవాలని,ఏవైనా లోటుపాట్లు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిశ్కరించుకోవాలని సూచించారు.చివరి విడత గ్రామపంచాయితీ ఎన్నికలు ఎలాంటి పొరపాటులకు తావు లేకుండా నిష్పక్షపాతంగా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.17వ తేదీ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు,అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభించాలని తెలిపారు.ఓటర్ల సంఖ్యను బట్టి అవసరమైన అదనపు సిబ్బందిని నియమించుకుని పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ ప్రత్యేక అధికారి శ్వేత,తహసీల్దార్ నాగరాజు,ఎంపిడిఓ బాబు,డిప్యూటి తహసీల్దార్ రామ్మోహన్,ఎంపిఓ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక అభివృద్ధికి బాట- నిమ్జ్ భూసేకరణ వేగం



జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**ప్రజాపక్షం/ సంగారెడి:**జిల్లాలో అమలవుతున్న ప్రతిష్టాత్మ ప్రాజెక్ట్ నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మాన్యుఫాక్చరింగ్ జోన్ ( నిమ్జ్‌తో పాటు తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టీజిఐఐసి) ప్రాజెక్టులకు సంబందించిన భూసేకరణ పనులను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అదికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో నిమ్జ్ రెవెన్యూ టీజీఐఐసి అదికారులో భూసేకరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియలను త్వరితరగతిన పూర్తి చేసి రైతులకు చెలించాల్సిన పరిహారం సకాలంలో అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అదికారులను ఆదేశించారు. నిమ్జ్ ఫేజ్ (పరిదిలో మిగిలిన ఉన్న భూముల స్వాదీనాన్ని వేగవంతం చేసినేషనల్ ఇండస్ట్రీయల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ( ఎన్ఐసిడిసి)కు వెంటనే అప్పగించాలని సూచించారు. పేజ్‌లో 1లో బర్దిపూర్, యెల్గోయి, గ్రామాల్లో కొంత భూమి ఇంకా స్వాధీనం కావాల్సి ఉందని అలాగే ఫేజ్2పరిదోలోకి ఎచ్చే హద్నూర్ గ్రామంలోని కొంత భాగాన్ని కూడా ఎన్ఐడిసిసి అవసరాల కోసం భూసేకరణ పనులను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ఇప్పటికి ఎన్ఐసిడిసి కు అవసరమైన భూమిలో సుమారు 93 శాతం భూమిని స్వాదీనం చేసుకుని టీజీఐఐసి అప్పగించినట్లు అదికారులు కలెక్టర్‌కు వివరించారు. మిగిలిన భూముల స్వాదీనాన్ని త్వరగా పూర్తి చేసి ప్రాజెక్టు పురోతగతికి ఏలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. భూ సేకరణ వేగంగా పూర్తి చేయడమే కాకుండా రైతులకు తక్షణమే ప్రయోజనం అందేలా చూడాలని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాదురి, సంగారెడ్డి ఆర్డీఓ రాజేందర్, టీజిఐఐసి జోనల్ మేనేజర్, రతన్ రాథోడ్, నిమ్జ్ డిప్యూటీ తహసీల్దారు ఆనంద్ కుమార్‌తో పాటు సంబందిత అదికారులు పాల్గొన్నారు.



# న్యాయవాదుల 5వ రాష్ట్ర సదస్సుకు తరలిరండి

## జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పులి సత్యనారాయణ



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** సామాజికన్యాయం, న్యాయవాద హక్కులు, రక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐఎల్ పిఎ) 5వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయడం కోసం హనుమకొండ జిల్లా న్యాయవాదులు పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షలు పులి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ నెల 20 న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరుగు ఐఎల్ పిఎ 5వ రాష్ట్ర సదస్సు గోడ పత్రికలను మంగళవారం హనుమకొండ జిల్లా కోర్టు ఆవరణలో విడుదల చేసి వారు మాట్లాడారు. సమాజంలోని అన్ని వర్గాలకు రక్షణ చట్టాలున్నాయని ప్రజల హక్కుల కోసం నిరంతరం వాదించే న్యాయవాదులకు రక్షణ చట్టం లేకపోవడం శోచనీయమని, 80 ఏండ్ల స్వాతంత్ర భారత దేశంలో ఇంకా అసమానతల సమాజం కొనసాగడం శోచనీయమని ఆయన అన్నారు. సమాజంలో అత్యున్నత విద్యతో పాటు రాజ్యాంగాన్ని అధ్యయనం చేసిన ఉన్నత విద్యావంతులైన న్యాయవాదులు చైతన్యం చెందడం ద్వారా సమాజానికి మేలు జరుగుతుందని ఆయన అన్నారు. మహిళా సమానత్వం, ఆయా వర్గాలకు సమ న్యాయం జరగాలని న్యాయవాదులతో పాటు ప్రజలను చైతన్యం చేస్తున్న ఐఎల్ పిఎ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐఎల్ పిఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయిని నరేందర్ మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ సిద్ధాంత పునాదితో పని చేస్తున్న ఐ ఎల్ పి ఎ మెజార్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని,

## ఎన్నికల అధికారుల తిప్పలు..పరీక్షా ఫలితాల మాదిరిగా టెన్షన్ మళ్లీ

**ప్రజాపక్షం/నెక్కొండ :** బుధవారం 17వ తేదీ జరగనున్న మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం పలు శాఖల నుండి ముఖ్యంగా పాఠశాల టీచర్లకు ఎన్నికల అధికారులుగా డ్యూటీలు కేటాయించారు. ఈ క్రమంలో వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని ఒక ప్రయివేట్ ఫంక్షన్‌హాల్‌లో గోడకు అతికించిన జాబితా ముందు ఎన్నికల అధికారులు గుంపులుగా చేరి మా పేరు ఉందా? ఏ గ్రామానికి డ్యూటీ పడింది? అంటూ కళ్లజోడు సర్దుకొని వెతుక్కుంటూ కనిపించారు. ఆ దృశ్యం చూసిన వారికి..పాఠశాలల్లో ఫలితాల బోర్డు ముందు నిలబడి పాసైనమా? ఫెయిలా? అంటూ విద్యార్థులు పేర్లు వేతుక్కునే సీన్ గుర్తొచ్చిందని నవ్వులు పూయించారు. ఈసారి పరీక్ష పేపర్ కాదు.. పోలింగ్ బూత్.. ఫలితం కాదు.. డ్యూటీ గ్రామం, అయినా టెన్షన్ మాత్రం విద్యార్థి స్థాయిలోనే! ఎన్నికల పండగలో ఓటర్ల హడావుడి ఒక వైపు ఉంటే, అధికారులు మాత్రం జాబితాల ముందు నిలబడి డ్యూటీ రిజల్ట్ కోసం ఎదురు చూస్తున్నారన్న హాస్య వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ప్రజాస్వామ్య పండగ వెనుక ఇలా కనిపించని అధికారుల పరీక్ష కూడా నడుస్తోందన్నదే అసలు దృశ్యం.

## శాంతియుత ఎన్నికల నిర్వహణకు పోలీసుల అప్రమత్తత

**ప్రజాపక్షం/నెక్కొండ :** నేడు జరగనున్న మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీసులు అప్రమత్తయ్యారు. నెక్కొండ వాసవి ఫంక్షన్ హాల్‌లో డిసిపి ప్రభాకర్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో, మండలంలోని గ్రామ పంచాయతీల్లో ఓటింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బందికి గ్రామాల కేటాయింపు జాబితాను నెక్కొండ ఎస్ఐ మహేందర్ చదివి వినిపించారు. ఈ సందర్భంగా డిసిపి ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి పోలీస్ అధికారి అప్రమత్తతతో పనిచేసి శాంతియుత వాతావరణంలో ఓటింగ్ సజావుగా సాగేందుకు సహకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఐ సన్నాయిల శ్రీనివాస్‌తో పాటు ఇతర పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్‌టిసి డిపోను సందర్శించిన సంస్థ వైస్ చైర్మన్ నాగిరెడ్డి



**ప్రజాపక్షం/ములుగు :** టిఎస్ ఆర్‌టిసి చైర్మన్ ఎడిజి నాగిరెడ్డి మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యాల దృష్ట్యా మేడారం ఆర్‌టిసి డిపోను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బస్సుల ప్రాంగణం, ప్రయాణికుల వేచి ఉండే ప్రదేశాలు, శుభ్రత, తాగునీటి సౌకర్యాలు తదితర ఏర్పాట్లకు సంబంధించిన ప్రణాళికను ఆయన పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గత జాతర కన్నా బస్సులు అందుబాటులో ఉన్నందున ట్రాఫిక్ జాం అవకుండా తగిన జాగ్రత్తలపై ఎస్‌పితో చర్చించారు. ఆర్‌టిసి అధికారులకు నిరంతరం సహకరిస్తున్న పోలీస్ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. జాతర సమయంలో భక్తులు రద్దీ దృష్ట్యా ప్రత్యేక బస్సు సర్వీసులు నడపాలని, అలాగే డ్రైవర్లు, కండక్టర్లు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. భక్తుల భద్రత, సౌకర్యాలే లక్ష్యంగా ఆర్‌టిసి అధికారులు పోలీసులతో కలిసి సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ఓఎస్‌డి శివమ్ ఉపాధ్యాయ ఐపిఎస్, ఆర్‌టిసి ఈడిఎం మునిశేఖర్, ఈడిఈ వెంకన్న, ఈడి సాల్మన్ ఆర్ఎం విజయ భాను, ఆర్ఎం రవిచంద్ర, ములుగు డిఎస్‌పి రవీందర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌స్పెక్టర్ శంకర్, పస్రా సిఐ దయాకర్, ఆర్ఐ అడ్మిన్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ధనుర్మాస ఉత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ




**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** చరిత్రకు నిలయమైన మన వరంగల్ నగర నడి మధ్యన గోవిందాద్రి కొండపై స్వయంభుగా వెలిసిన శ్రీదేవి భూదేవి నీలాదేవి సతీసమేతుండైన శ్రీ గోవిందరాజస్వామి దేవస్థానం నందు ధనుర్మాస ఉత్సవాలు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామనుజ చిన్న జీయర్ స్వామి మంగళ శాసనాలతో వికాస తరంగిణి వరంగల్, హనుమకొండ అధ్యక్షులు డాక్టర్ బచ్చు రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేయడం జరిగిందని, మంగళవారం వరంగల్ క్యాంప్ కార్యాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సమక్షంలో ధనుర్మాస ఉత్సవాల గోడపత్రికను ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అర్చక జేఏసి అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాసస్వామి, ఆలయ అర్చకులు రత్నాకర్ వర్మ, వరయోగుల లక్ష్మణస్వామి, ప్రసాద్ స్వామి, వెంకటేశ్వర్ల స్వామి, అడ్వకేట్ ఓడపల్లి శ్యామ్ కృష్ణ, అదేవిధంగా ఆలయ పాలకవర్గ సభ్యులు గూడ శారద, దౌడు నాగరాజు, గుళ్ళపల్లి రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజు, రాష్ట్ర పిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్, రాష్ట్ర ఎస్‌సి సెల్ అధ్యక్షుడు భాషపాక సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## నేటి ఆరోగ్య బీమా రేపటి ఆర్థిక భరోసా

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** చల్వాయి బెటాలియన్ ప్రాంగణంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో హెల్త్ ఇన్సూరెన్స్ అవగాహన సదస్సునే నిర్వహించడం జరిగింది ఎస్‌బిఐ ప్రతినిధులు ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి వారి కుటుంబాలకు కొత్తగా అందుబాటులో ఉన్న హెల్త్ ఇన్సూరెన్స్ పథకాల గురించి వివరించారు ఇందులో ఇటీవలే ఎస్‌బిఐ ప్రవేశ పెట్టిన శాపర్ సూపర్ టాప్ అప్ గురించి తెలియజేశారు అలాగే అప్లికేషన్ ప్రాసెస్ క్లెయిమ్ సెటిల్‌మెంట్ విధానం లాభాలు హాస్పిటల్ ల సమాచారం సిబ్బందికి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి కమాండంట్ కె సుబ్రహ్మణ్యం బెటాలియన సిబ్బంది ఎస్‌బిఐ యంత్రాంగం పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎస్‌బిఐ హెల్త్ ఇన్సూరెన్స్ రీజినల్ మేనేజర్ జె అనిరుధ్ మాట్లాడుతూ ఎస్‌బిఐలో పోలీస్ శాలరీ ప్యాకేజీ ఉన్నవారికి బ్యాంకు నూతనంగా ప్రవేశ పెట్టిన శాపర్ క్లాసిక్ శాపర్ సూపర్ టాప్ అప్ ఇన్సూరెన్స్ స్కీమ్‌లు అనేవి అతి తక్కువ ప్రీమియం 8906రూపాయలు సంవత్సరంకు చెల్లించడం ద్వారా 55లక్షల వరకు ఆరోగ్య బీమా వర్తించేలా రూపొదించిబడింది పోలీస్ వారు నిత్యం సవాళ్లను ఎదుర్కుంటూ ఉంటారు.

## రమేష్ లూనావత్‌కు కెయు డాక్టరేట్

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** కాకతీయ విశ్వవిద్యాలయ న్యాయ శాస్త్ర విభాగ పరిశోధకుడు రమేష్‌లు నావత్‌కు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు, డాక్టర్ రమేష్ లునావత్ "ప్రొటెక్షన్ అఫ్ చైల్డ్ రైట్స్ ఇన్ ఇండియా : ఎ స్టడీ విత్ రిఫరెన్స్ టూ ది ప్రొటెక్షన్ అఫ్ చిల్డ్రెన్ ఫ్రం సెక్సువల్ ఆఫెన్స్ (పోక్సో) ఆక్ట్ 2012 అనే అంశం పై విభాగ విశ్రాంత ఆచార్యులు డాక్టర్ వై. పద్మజా రాణి పర్యవేక్షణలో పూర్తిచేశారు, రామ్ నాయక్ తండా, బుచ్చిరెడ్డి పల్లి, నల్లబెల్లి మండలం, వరంగల్ జిల్లా కు చెందినా డాక్టర్ రమేష్ లునావత్ ప్రస్తుతం వరంగల్ కోర్ట్ లో న్యాయవాదిగా ఉన్నారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, డాక్టర్ రమేష్ లునావత్ ను అబినందించారు.

## మానవతా దృక్పథంతో ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/లింగాలఘణపురం :** మానవతా దృక్పదంతో మంచితనానికి తోడుగా నిలిచింది. మండల కేంద్రం లోని ఎడ్ల జనార్ధన్, గత కొద్ది రోజుల క్రితం, మృతిచెందగా, అతని, సుమతమ్మ, ఆమె జీవనోపాధి కొరకై, నిత్యం బాధపడుతూ ఉండేది. ఇట్టి విషయాన్ని, గమనించి, జీవనోపాధి కొరకై, స్థానిక సంస్థల ఎన్నికల్లో నూతనంగా, 12వ వార్డు సభ్యులుగా, బండ్ల సత్తయ్య, ఎన్నికై ఘనవిజయం సాధించి, మానవత్వానికి పేరుగా భావించి, ఆమెకు, నెలకు సరిపడా, వంట సామాన్లను, వార్డు సభ్యులతో ఆయన అందజేశారు. 12వ వార్డులోని వార్డు సభ్యులు, సత్తయ్యకు కృతజ్ఞతలు తెలిపి, ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో పూసలి శ్రీనివాస్, వంగ జనార్ధన్, మహేశ్వరం నర్సింహులు (ఎంఎన్), పిట్టల శ్రీశైలం, మాజీ కోఆప్షన్ నెంబర్, ఎండి జానీ, పి.నర్సయ్య, బోయిని ఎల్లయ్య, యాదవ రెడ్డి, మహిళలు ఐలమ్మ, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

### మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం/మంగపేట :** మండలంలోని నర్సింహాసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోనీ మల్లూరు వాగు ప్రాజెక్టు కుడి కాలువ తూము లాకు లింకేజి తెగిపోవడంతో గత కొంత కాలంగా ప్రాజెక్టుకు ఇరువైపులా వున్నా అన్నదాత రైతన్నలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రైతన్నలకు వేసంగి వరి పంటకు నీటి ఏద్దడి కలగ కూడదు అని స్థానిక నాయకులు రైతుల ద్వారా విషయం తెలుసుకోని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దణసరి అనసూయ సీతక్క కు వివరించగ వెంటనే స్పందించి రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ద్యేయం అని ఇరిగేషన్ ఈఈతో మాట్లాడి పక్కన వున్నా రాష్ట్రంలోని విశాఖపట్నం నుండి ప్రొఫషనల్ అండర్ వాటర్ డైవర్స్ నలుగురు బృందంతో రెండు రోజులు మరమ్మత్తులు చేపట్టాగా ఇరిగేషన్ అధికారుల సూచనల మేరకు దాదాపు గా పూర్తి అయింది. తదుపరి కొత్త తూము కూడా ఏర్పాటు చేసి సెటర్స్ లాకుల నిర్మాణం కూడా చేశారు. అని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమం లోఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి కాటబోయిన నర్సింహారావు, మండల ఉపాధ్యక్షులు గాదె శ్రవణ్, మల్లూరు ఉత్సవ కమిటీ చైర్మన్ ఎర్రంగారి సురేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు తాతినేని హరికృష్ణ , యువజన కాంగ్రెస్ నాయకులు బసరికాని నాగార్జున అన్నలా వెంకన్న పాల్గొన్నారు.

## మానుకోట జిల్లా అభివృద్ధికి రైల్వే మెగా మెయిన్ డిపో అవసరం

**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** మహబూబాబాద్ కు రైల్వే మెగా మెయిన్ డిపో సాధనకు స్థానిక కుమరం భీమ్ విగ్రహం నుండి విద్యార్థులు ర్యాలీ నిర్వహించి ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యార్థి, డిపో సాధన కమిటీ బాధ్యులు మాట్లాడుతూ దక్షిణమధ్య రైల్వే జోన్ పరిధి లోని మహబూబాబాద్ లో రూ. 908.15కోట్లతో మెగా మెయిన్టెనెన్స్ డిపో ఏర్పాటు చేయుటకు అక్టోబర్ లోనే ఉత్తర్వులు విడుదల చేయడం జరిగిందని, ఈ డిపో లో పీరియాడికల్ ఓవర్హాలింగ్, రెగ్యులర్ ఓవర్హాలింగ్, సిక్ లైన్, ట్రైన్ ఎగ్జామినేషన్ వంటి సదుపాయాలు ఉంటాయని, దీనివల్ల ఈ ప్రాంతం లో ప్రత్యక్షంగా, పరోక్షంగా గిరిజన యువతకు ఉపాధి లభిస్తుందని కాబట్టి ఈ మెగా డిపో ను వదులు కోవడానికి ఇక్కడి ప్రజలు సిద్ధంగా లేరని, రైల్వే అధికారులు తమ నివేదికలో మానుకోట డిపో ఏర్పాటుకు అనువైన ప్రాంతంగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే ఈ డిపో సాధనకు స్థానిక ప్రజాప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వం అనుకూలంగానే ఉందని, రాజకీయంగా ఇక్కడినుండి తరలించే ప్రయత్నాన్ని ఉద్యమ స్ఫూర్తితో అన్నీ రాజకీయ, కుల, ప్రజా, విద్యార్థి, ఇతర సంఘాలు అడ్డుకునే విదంగా ఒకే గొంతుకతో పోరాడేందుకు కలిసిరావాలని వక్తలు పిలుపునిచ్చారు. విద్యార్థి సంఘాలు ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, విజెఎస్, డిఎస్ఎఫ్ఐ, రాజకీయ పార్టీ లు, కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఐఎంల్ న్యూడెమోక్రసీ, టిడిపి, టిపిజెఏసి,కుల సంఘాలు ఎల్‌హెచ్‌పిఎస్, వడ్డెర సంఘం, రజక సంఘం, నాయి బ్రాహ్మణ సంఘం, ప్రైవేట్ అధ్యాపకుల సంఘం, తెలంగాణ కళాకారుల సంఘం,మేరు సంఘాల బాధ్యులు పట్ల మధు పాల్గొన్నారు.

# గ్రామాలాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** గ్రామాల అభివృద్ధికి సర్పంచ్ లు అంకిత భావంతో ఐక్యంగా పని చేసి, ప్రజల సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో దశలో విజయం సాధించిన వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు మంగళవారం రోజు భూపాలపల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లకు, ఉప సర్పంచ్ లకు, వార్డు మెంబర్లకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధనకు ప్రజల సమస్యలు సర్పంచ్ లు వేగంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల మొదటి దశ విజయవంతంగా పూర్తి అయిందని, రెండో దశ త్వరలో ప్రారంభం కానుందని చెప్పారు. అర్హులందరికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డుల పంపిణీ, సన్నబియ్యం సరఫరా జరుగుతుందని వివరించారు. ఈ ఎన్నికల్లో ఓటమి చెందిన నాయకులు నిరుత్సాహ పడకుండా, రేపు రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలన్నారు. అంతకుముందు గ్రామాల వారీగా సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్లు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి, పూల బొకే లు ఇస్తూ, స్వీట్లు తినిపించారు. ఎమ్మెల్యే కూడా సర్పంచ్ లకు, ఉప సర్పంచ్ లకు, వార్డు మెంబర్లకు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



**ప్రజాపక్షం/వాజేడు:** ములుగు జిల్లా వాజేడు మండలం లోని గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలో 17 పంచాయతీలకు ఎలక్షన్స్ జరగనున్నాయి. వాజేడు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నందు మంగళవారం 17 పంచాయతీలకు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి సిబ్బంది పోలింగ్ సామాగ్రిని పంపిణీ చేశారు. 152 పోలింగ్ బూత్లను అధికారులు సిద్ధం చేశారు. 17 గ్రామ పంచాయతీలకు 152 వార్డులో గాను 33 ఏకగ్రీవమయ్యాయి. 17 సర్పంచ్ స్థానాలకు 52 మంది, 119 వార్డు లకు 300 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించిన పిఓలు, వివోలు పోలింగ్ సామాగ్రి తీసుకొని వారి కేటాయించిన వాహనాల్లో బయలుదేరారు. ఎలక్షన్ డ్యూటీ పడటంతో చంటి పిల్లల తో బయల్దేరి ఎలక్షన్ డ్యూటీకి హాజరయ్యారు. మండలంలో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఓటింగ్ జరగనుండగా మధ్యాహ్నం రెండు గంటల ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. అనంతరం మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి గెలిచిన అభ్యర్థులను ఖరారు చేయనున్నారు.

## సర్పంచుల గెలుపులో సంక్షేమ పథకాలదే కీలక పాత్ర



**ప్రజాపక్షం /సంగెం:** గ్రామాల్లో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నూతన సర్పంచులకు పిలుపునిచ్చారు. మంగళవారం హనుమకొండ భవాని నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంగెం మండలానికి చెందిన నూతన సర్పంచులు, వార్డు సభ్యులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారిని, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయుబ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేనుసన్మానించారు.

### సంక్షేమ పథకాలే విజయ సోపానాలు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలోకి వెళ్లడం వల్లే సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గెలిచిన సర్పంచులు అహర్నిశలు ప్రజా సేవలో నిమగ్నం కావాలని, గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని దిశానిర్దేశం చేశారు.

### ఎమ్మెల్యేను కలిసిన వారిలో..

సంగెం మండలంతో పాటు వివిధ గ్రామాల నుండి గెలుపొందిన ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారిలో ముఖ్యులు గొల్లపల్లి కన్నబోయిన సంధ్యస్వామి, కృష్ణానగర్ గోపతి రవళి రవి యాదవ్, మొండ్రాయి గూడ స్వరూప, ముమ్మిడివరం శ్రీ నల్లం వీరస్వామి, తీగరాజు పల్లి శ్రీ కరజుగుత్త గోపాల్, వెంకటాపూర్ శ్రీ తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్, వి ఆర్ ఎన్ తండా బానోతు వెన్నెల అవినాష్, వంజరపల్లి శ్రీ మోర్తాల చందర్‌రావు (ఉపసర్పంచ్) పాల్గొన్నారు.

## ఎన్నికల్లో గెలుపోటములు సహజం

### దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి



**ప్రజాపక్షం/దుబ్బాక:** ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, గెలిచిన ఓడిన ఎంత ఎదిగితే అంత ఒదిగి ఉండాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. దుబ్బాక నియోజకవర్గంలోని దుబ్బాక, మిరుదొడ్డి, అక్బర్‌పేట భూంపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ తరుపున విజయం సాధించిన సర్పంచులకు దుబ్బాకలో ఆత్మీత సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా విజయం సాధించిన సర్పంచులను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి ఘనంగా సన్మానించారు. నియోజకవర్గంలో పరిధిలోని 141 గ్రామ పంచాయతీలకు 84గ్రామ పంచాయతీల్లో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలుపు ప్రజల్లో గులాబీ పార్టీకున్న ఆదరణకు నిదర్శనమన్నారు. అభివృద్ధి వైపు దృష్టి పెట్టాలని గ్రామాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామి ఇచ్చారు. కొత్త సర్పంచ్‌లు ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డిను కలువడానికి దుబ్బాకకురావడంతో పండగ వాతావరణం నెలకొంది.

## నేడే మూడవ విడత పోలింగ్.. సామాగ్రితో సిబ్బంది



**ప్రజాపక్షం / హుస్నాబాద్:** సిద్దిపేట జిల్లాలో హుస్నాబాద్, కొహెడ, అక్కన్నపేట మండలాల్లో జరగనున్న మూడవ విడత ఎన్నికలకు సర్వం సిద్ధమయినట్లు ఎన్నికల అధికారులు హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బందికి అసిస్టెంట్ డిస్ట్రబూటర్స్ ఎన్నికల అధారిటి ఎంపిడివో మరియు తహశీల్దార్ లక్ష్మ రెడ్డి సమక్షంలో సామాగ్రిని సిబ్బందికి కేటాయించారు. సామాగ్రిని సరిచూసుకుని సిబ్బంది కి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు వారికి ప్రత్యేకంగా కేలాయించిన వాహనాలల్లో తరలి వెల్లారు.తహశీల్దార్ సమక్షంలో స్టేజీ 216 మంది రిటర్నింగ్ అధికారులు, 126 మంది, ప్రోసిడింగ్ అధికారులు126 మంది 368 మంది ఇతరులను కేటాయించినట్లు అధికారులు తెలిపారు. మూడు మండలాలకు కలిసి 82గ్రామ పంచాయితీలు ఉండగా 11 గ్రామ పంచాయితీలు ఏకగ్రీవంగా ఎన్నిక కాగ 71 గ్రామ పంచాయితీలకు నేడు ఎన్నికలు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు పోలింగ్ జరగుతుందని తెలిపారు. గ్రామాల్లో ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## పాలంపేట ఉప సర్పంచ్‌గా చింతం ప్రకాష్



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** స్థానిక సంస్థల ఎన్నికల పోరులో మండలంలోని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప పాలంపేట గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గా చింతం ప్రకాష్ ఎంపికయ్యారు పాలంపేట గ్రామ వార్డులు 10 కాగా వాటిలో మూడు వార్డులు కాంగ్రెస్ కైవాసం చేసుకుంది. మిగతా ఏడు వార్డులు టిఆర్ఎస్ కైవాసం చేసుకుంది. 8వ వార్డు మెంబర్ గా చింతం ప్రకాష్ గెలుపొందారు. పోరులో టిఆర్ఎస్ ఏడు అభ్యర్థులు గెలుపొందడంతో అభ్యర్థులుగా చింతం ప్రకాష్ ను ఉపసర్పంచిగా ఎన్నుకోవడం జరిగింది. మంగళవారం రోజు చింతం ప్రకాష్ విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి అయిన చల్లగొండ రాజును సర్పంచ్ గా తనను ఉప సర్పంచ్ గా ఎంపిక చేసిన గ్రామ ప్రజలకు వార్డు సభ్యులకు టిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు మల్కా రమేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాలంపేట గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న పంచాయతీ పాలకవర్గం సమిష్టితో ముందుండి పనిచేస్తానని అన్నారు.

## బచ్చన్నపేట సర్పంచ్‌గా ఆల్వాల నర్సింగరావు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** గ్రామ పంచాయతీ రెండో విడుత ఎన్నికలలో జనగామ జిల్లా బచ్చన్నపేట మేజర్ గ్రామ పంచాయితి సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టి బలపరిచిన అల్వాల నర్సింగరావు గ్రామ సర్పంచ్‌గా విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల అభివృద్ధి పారదర్శక పాలనతో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకంగా వ్యవహరిస్తానని ఈ విజయం తన వ్యక్తిగత విజయం కాదని బచ్చన్నపేట గ్రామ ప్రజల విజయమని గ్రామాభివృద్ధి ప్రగతి పథంలో నడిపించి ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.

## ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** జిల్లాలో మూడో విడుత గ్రామపంచాయతీ ఎన్నికలు బుధవారం జరగనున్న నేపథ్యంలో ఎన్నికల సామాగ్రితో మంగళవారం సిబ్బంది గ్రామాలకు చేరుకున్నారు. పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీగా నిర్వహించేందుకు మండల ప్రత్యేకాధికారి ఆధ్వర్యంలో మండల ఎన్నికల అధికారి, ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ, తహశీల్దార్ కమలాద్రి సహకారంతో గ్రామాలలో ఎన్నికల నిర్వహణకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలోని 37 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగతా 34 గ్రామాలలో సర్పంచ్, వార్డుసభ్యుల స్థానాలకు బుధవారం ఎన్నికలు జరిపేందుకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి మండల రిటర్నింగ్ అధికారి దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల వేళ గ్రామాలలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా ఎస్పీ శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరగగా భోజన విరామం తరువాత 2గంటల నుంచి ఓట్ల లెక్కింపుతో భవితవ్యం తేలనుంది.

## పొన్నాల సర్పంచ్ వెంకటయ్యకు సన్మానం



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ః** పొన్నాల గ్రామ సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికైన అమ్ముల వెంకటయ్యను మంగళవారం సిద్దిపేట పట్టణానికి చెందిన శ్రీ రాజరాజేశ్వర రియల్ ఎస్టేట్ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. వారు మాట్లాడుతూ మా రియల్ ఎస్టేట్ సంఘం సభ్యుడు అమ్ముల వెంకటయ్య పొన్నాల గ్రామ సర్పంచ్‌గా ఎన్నిక కావడం సంతోషంగా ఉందన్నారు. సంఘం అధ్యక్షుడు ఉపేందర్,ఆకుల రాజు,మల్లికార్జున్,గణేశ్,కృష్ణ,యాదవ రెడ్డి,నరసింహారెడ్డి,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## బాల సదన్ తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవాధికార కార్యదర్శి

**ప్రజాఫక్షం/సంగారెడ్డి :** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ,జిల్లా ప్రదాన న్యాయ మూర్తి జి.భవాని చంద్ర ఆదేశాల ప్రకారం మంగళవారం బాలసదన్, ,సంగారెడ్డి, నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య తనికి నిర్వహించారు. ఈ తనిఖి లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైన అవగాహనా ఉండాలన్నారు. అందరు క్రమ శిక్షణగా ఉండాలన్నారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అదే విధంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మంచి చదువులు చదవి ఉన్నత ఎదుగుదల ఎదగాలన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయంలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం సంగారెడ్డి సంప్రదించాలని సూచించారు.

## మల్లూరు నరసింహుడికి శాంతి కల్యాణం

**ప్రజాపక్షం/మంగపేట :** మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రం స్వయంబుగా వెలసిన మల్లూరు శ్రీ హేమాచల శ్రీ లక్ష్మీనృసింహ స్వామి చెంచులక్ష్మి ఆదిలక్ష్మి అమ్మవార్లకు మంగళవారం స్వాతి నక్షత్రము సందర్భంగా దేవస్థానంలో ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ శాంతి కళ్యాణం (మాస కళ్యాణం) నిర్వాహించారు కల్యాణంలో అర్చకులు భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్న ఎన్నికల నిర్వహణ వ్యవస్థ

### ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకుడు బొంకూరి రాజు



**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** గ్రామీణ స్వరాజ్యాన్ని నెలకొల్పేందుకు జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పారదర్శకత ఓటర్లకు స్వేచ్ఛాయుత పరిస్థితులు లేకుండా పోయాయని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఒక ప్రకటన ద్వారా విమర్శించారు. నేడు తెలంగాణ గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల్లో మద్యం ఏరులై పారుతున్న, అభ్యర్థులు, ఓటర్లకు ఒకరికి మించి ఒకరు డబ్బులు అధికంగా పంపిణీ చేస్తుంటే, వాటిని అరికట్టడంలో రాష్ట్ర ఎన్నికల సంస్థ, రాష్ట్ర పోలీసు విభాగం ఘోరంగా విఫలమవుతున్నట్టుగా నిరూపణ అవుతుంది.
రాజ్యాంగ సంస్థలను సైతం నిర్వీర్యం చేయడం గమనార్హం అని అన్నారు. ఎన్నికల్లో ఏరులై పారుతున్న మద్యం ఓటు కొనుగోలు కోసం డబ్బుల పంపిణీ మూలంగా నీతి నిజాయితీ కలిగిన ఉన్నత ఆశయాలతో రాజకీయాల్లో రాణించాలని, వస్తున్న అతి సామాన్యమైన యువతకు అవరోధాలుగా మారి వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది. రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామ గ్రామాన ఓటు యొక్క విలువను శక్తిని తెలియజేయడంలో విఫలమవుతున్నట్టు స్పష్టంగా అర్థం అవుతుంది. ఎన్నికల నిర్వహణ చూస్తే గ్రామాల్లో విష సంస్కృతి నాటుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు అని విమర్శించారు. ప్రతి సామాన్యుడు సింహాసనం మీద కూర్చునేలా ప్రభుత్వ పాలన వ్యవస్థ ఉండాలని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రౌండ్ టేబ్ సమావేశాల్లో నిర్ణయాత్మక వయస్సు వచ్చే ప్రతి వ్యక్తికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు ఉండాలని, మహా పోరాటం చేసి బీసీ, ఎస్సీ, ఎస్టీలందరికీ ఓటు హక్కు సాధించి పెట్టారు. 75 సంవత్సరాల స్వాతంత్ర భారతంలో ఇప్పటికీ గ్రామాల్లో ప్రజలకు ఓటు యొక్క విలువ శక్తి తెలియజేస్తూ ఎన్నికల్లో మద్యం, డబ్బు పంపిణీ చేయడాన్ని అరికట్టడంలో ప్రభుత్వ వ్యవస్థలన్నీ విఫలమవుతున్నాయని అన్నారు. భవిష్యత్తులో ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్యం నిర్వీర్యం అవుతుందని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు.

# స్వామివారి నామస్మరణతో... పరిపూర్ణమైన ఆశీస్సులు

### భక్తులనుద్దేశించి అనుగ్రహ భాషణం చేసిన పీఠాధిపతి

### పోటెత్తిన నాచగిరి, శ్వేతగిరి కొండలు

### నాచగిరి క్షేత్రంలో...

### వైభవంగా గిరి ప్రదక్షణం

**ప్రజాపక్షం/గజ్వేల్ :** నాచగిరిశుడి నామస్మరణతో భక్తులపై పరిపూర్ణమైన ఆశీస్సులు ఉంటాయని శ్రీ గురు మదనానంద పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామిజీ పేర్కొన్నారు. స్వాతి నక్షత్రం సందర్భంగా మంగళవారం ప్రసిద్ధ నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ క్షేత్రంలో శ్రీ గురు మదనానంద పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామిజి శ్రీకారం చుట్టిన గిరి ప్రదక్షిణంలో వేలాదిగా తరలివచ్చిన భక్తజనం పాల్గొని పునీతులయ్యారు. ఈ సందర్భంగా స్వామీజీ భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. ధనుర్మాస ఆరంభ శుభ తరుణంలో జరిగిన గిరి ప్రదక్షిణంలో అత్యంత భక్తి ప్రపత్తులతో పాల్గొన్న భక్తులకు అంతా మంచే జరుగుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా వచ్చే జనవరి 13వ తేదీన స్వామివారితో గోదాదేవి కళ్యాణం జరగనుందని తెలిపారు. స్వయంభూ దేవుడైన శ్రీ లక్ష్మీ నారసింహుడు భక్తుల పాలిట కొంగు బంగారంగా విలసిల్లుతున్నట్లు చెప్పారు. ఈ పర్వదినాలలో స్వామివారిని అర్చించి సంపూర్ణ ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక భావనతో పురాతన, పుణ్యక్షేత్రాలను దర్శించాలని, తద్వారా ఆ కుటుంబానికి అంతా మంచే జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్ గుప్త ఆధ్వర్యంలో జరగగా, పాల్గొన్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డిని స్వామి వారు ఆశీర్వదించారు. దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయ రామారావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చక్కటి ఏర్పాట్లు జరగగా, ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది, వేలాదిగా తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు. కాగా తెల్లవారుజామునే స్వామివారు కొలువుదీరిన నాచగిరి, శ్వేతగిరి కొండలు భక్తులతో పోటెత్తాయి.

# పంచాయతీలకు నిధుల కేటాయింపుపై నిలదీత

**ప్రజాపక్షం/హనుమకొండ :** వరంగల్ జిల్లాలోని గ్రామ పంచాయతీలకు నిధుల కేటాయింపు, మహిళా ప్రజాప్రతినిధుల శిక్షణ, డిజిటల్ పాలన, గ్రామీణ మౌలిక సదుపాయాల పురోగతిపై లోక్‌సభలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిని ప్రశ్నించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం కింద వరంగల్ జిల్లాలోని గ్రామ పంచాయతీలకు ఇప్పటివరకు ఎంత మేరకు నిధులు కేటాయించారో, వాటి వినియోగ ధృవీకరణ పత్రాలు సమర్పణ స్థితిగతులపై వివరాలు ఇవ్వాలని కోరారు. అలాగే రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ పథకం కింద మహిళా సర్పంచులు, మహిళా ప్రజాప్రతినిధులకు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాల వివరాలు, శిక్షణ పొందిన మహిళల సంఖ్యను వెల్లడించాలని అడిగారు. అలాగే గ్రామ పంచాయతీల్లో పారదర్శక పాలన కోసం ఈగ్రామ్ స్వరాజ్ పోర్టల్ వంటి డిజిటల్ పాలనా సాధనాల అమలు స్థితి ఏమిటి, వరంగల్ జిల్లాలో ఎన్ని పంచాయతీలు ఈ పోర్టల్‌ను వినియోగిస్తున్నాయో స్పష్టత ఇవ్వాలన్నారు.అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించి వరంగల్ జిల్లాలో పూర్తయిన ప్రాజెక్టులు, ప్రగతిలో ఉన్న పనుల వివరాలు తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డా. కడియం కావ్య డిమాండ్ చేశారు.గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు, అధికారాలు అందితేనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, నిధుల వినియోగంలో పారదర్శకత, మహిళా నాయకత్వానికి బలమిచ్చే శిక్షణ అత్యంత కీలకమని ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. గ్రామీణ అభివృద్ధికి కేటాయించే ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా ఖర్చుకావాలని ఎంపీ స్పష్టం చేశారు.దీనికి స్పందించిన కేంద్ర పంచాయతీరాజ్ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ (లాలన్ సింగ్), 202021 నుంచి 202324 వరకు తెలంగాణ రాష్ట్రానికి రూ. 6,021.18 కోట్లు అన్‌టైడ్, టైడ్ నిధులుగా విడుదల చేసినట్లు తెలిపారు. 202021లో రూ. 1,847 కోట్లు, 202122లో రూ. 1,365 కోట్లు, 202223లో రూ. 1,415 కోట్లు, 202324లో రూ. 1,424.18 కోట్లు విడుదలైనట్లు మంత్రి వివరించారు.అయితే 202425కు సంబంధించి రూ.1,514 కోట్లు, 202526కు రూ.1,477 కోట్లు నిధులు ఇంకా విడుదల కాలేదని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికైన గ్రామీణ స్థానిక సంస్థలు లేకపోవడం, రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫారసుల అమలులో లోపాలు ఉండటమే ఇందుకు కారణమని చెప్పారు. పంచాయతీల స్థాయిల వారీగా నిధుల పంపిణీ రాష్ట్రాల బాధ్యతేనని, కేంద్ర ప్రభుత్వం వద్ద అలాంటి డేటా లేదని మంత్రి స్పష్టం చేశారు. మహిళా ప్రజాప్రతినిధుల శిక్షణ అంశంపై స్పందిస్తూ, రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ పునరుద్ధరణ తర్వాత 202223 నుంచి దేశవ్యాప్తంగా 75 లక్షల మంది మహిళలకు శిక్షణ అందించినట్లు తెలిపారు. ఇందులో 27.3 లక్షల మంది ఎన్నికైన మహిళా ప్రజాప్రతినిధులు ఉన్నారని చెప్పారు. అలాగే పంచాయత్ నేత్రి అభియాన్ కింద 2025 నవంబర్ 25 నాటికి 44,143 మంది మహిళా నాయకులను నాయకత్వం, పాలన, కమ్యూనికేషన్, నిర్ణయాత్మక నైపుణ్యాల్లో శక్తివంతం చేసినట్లు వివరించారు. డిజిటల్ పాలనపై సమాధానంగా, ఈగ్రామ్ స్వరాజ్ పోర్టల్ ద్వారా 202425లో 2.55 లక్షల గ్రామ పంచాయతీలు అభివృద్ధి ప్రణాళికలు అప్లోడ్ చేశాయని, పీఎఫ్ఎంఎస్ అనుసంధానంతో రూ. 61 వేల కోట్లకు పైగా నిధులు నేరుగా బదిలీ చేసినట్లు తెలిపారు. ప్రజలకు పారదర్శకత కోసం మెరి పంచాయత్, గ్రామసభల నిర్వహణకు పంచాయత్ నిర్ణయ్, ఆడిట్లకు ఆడిట్ ఆన్‌లైన్ వంటి యాప్‌లు ఉపయోగంలో ఉన్నాయని చెప్పారు. గ్రామీణ రహదారులు, తాగునీటి పనులపై అడిగిన ప్రశ్నకు పంచాయతీలు రాష్ట్ర పరిధిలోకి వస్తాయని, పూర్తి వివరాలు కేంద్ర ప్రభుత్వం వద్ద లేవని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, గ్రామీణ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే నిధుల సకాలంలో విడుదల, సమర్థ వినియోగం, మహిళల నాయకత్వానికి మద్దతు, డిజిటల్ పాలనకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా వరంగల్ వంటి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మరింత సహకరించాలని కోరారు



## మంత్రి సహకారంతో ఆదర్శ గ్రామంగా తాండను అభివృద్ధి చేస్తా

### మంత్రి దామోదర్ రాజనర్సింహ కలిసిన సంగమేశ్వర్ తాండ సర్పంచ్ సక్కుబాయి

**ప్రజాపక్షం/రేగోడ్ :** మెదక్ జిల్లాలో రేగోడ్ మండల గ్రామ పంచాయతీ ఎన్నికలో సంగమేశ్వర్ తాండ సర్పంచ్‌గా ఎంపికైన సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను సోమవారం సర్పంచ్ సక్కుబాయి, వార్డు సభ్యులు పీరియా నాయక్ సంగారెడ్డిలో కలిశారు. ఈ సందర్భంగా సక్కుబాయి మాట్లాడుతూ సంగమేశ్వర్ తాండ గ్రామపంచాయతీ అన్ని విధాలగా అభివృద్ధి చేస్తామని మంత్రి సహకారంతో ఆదర్శ గ్రామంగా సంగమేశ్వర్ తాండను అభివృద్ధి చేస్తామని అన్నారు

## నార్లవాయి వార్డు సభ్యుడికి ఘన సన్మానం

**ప్రజాపక్షం/సంగెం :** మండలం నార్లవాయి గ్రామ పంచాయతీ 7వ వార్డు సభ్యుడిగా ఎన్నికైన మొలుగూరి శ్రీనివాస్ను మంగళవారం ఘనంగా సన్మానించారు. భారతీయ జనతా పార్టీ (బిజెపి) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి ఆయనను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ చందర్ రెడ్డి మాట్లాడుతూ.. వార్డు సభ్యుడిగా ఎన్నికైన శ్రీనివాస్ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

## బిఆర్ఎస్‌లో చేరికలు

### గులాబీ గూటికి షాపూర్ కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/సంగెం :** రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలన నడుస్తోందని, మళ్లీ కెసిఆర్ ప్రభుత్వం వస్తేనే తెలంగాణ సుభిక్షంగా ఉంటుందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం సంగెం మండలం షాపూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.
**పార్టీలో చేరిన వారు:** జక్కుల సంపత్, గాలి మహేందర్, తుత్తురు రవి, కర్రే చంద్రయ్య, కర్రే సదయ్య, ఎండి యాకుబ్ తో పాటు మరికొంతమంది యువకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ధైర్యంగా ఉండి ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, యూత్ సభ్యులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏడుపాయల్లో కుక్కల స్వైర విహారం

**ప్రజాపక్షం/పాపన్నపేట :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని ఆలయం క్షేత్రంలో కుక్కలు భక్తులను భయపెట్టిస్తున్నాయి. ఏడుపాయల్లోని సత్రాల వద్ద కుక్కలు స్వైర వివహారం చేస్తూ భక్తులపై దాడి చేసిన సంఘటనలు చాలా ఉన్నాయి. మంగళవారం ఆలయ కార్యాలయంలో విధులు నిర్వర్తించి బైక్ వెళుతుండగా జూనియర్ అసిస్టెంట్ నాయి కోటి రవికుమార్ కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. దీనితో అతను చేతుకు కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతనిని మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించారు. కుక్కల బెడద లేకుండా అధికారులు చొరవ తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

## కామారెడ్డి జిల్లాలో పెద్దపులి సంచారం

ప్రజాపక్షం/నిజాంపేట్:కామారెడ్డి, మెదక్ జిల్లాల సరిహద్దుల్లో పెద్దపులి సంచరిస్తుందని, గ్రామాల్లోని వివిధ పశువులపై దాడులు చేస్తుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారి విద్యాసాగర్ అన్నారు. నిజాంపేట మండలం నస్కల్, నందగోకుల్, చల్మెడ జిల్లా సరిహద్దు గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పెద్దపులి ఏ సమయంలోనైనా రావచ్చని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. నిరంతరం ఫారెస్ట్ అధికారులు గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. రాత్రి వేళలో ప్రజలు పొలాల వద్దకు వెళ్లవద్దని సూచించారు.

### ఎంపిటిసి టూ... సర్పంచ్‌లుగా శ్రీనివాస్, స్రవంతి

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: 2019 స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిటిసిలుగా గెలిచిన చిన్నకోదూర్ ఎంపిటిసి ఇట్టబోయిన శ్రీనివాస్ చిన్నకోదూర్ మండల ఎంపిటిసిల ఫోరమ్ అధ్యక్షుడుగా కొనసాగి,ఆదివారం జరిగిన రెండవ విడత ఎన్నికల్లో చిన్నకోదూర్ గ్రామ సర్పంచ్‌గా భారీ మెజారిటీతో ఎన్నికయ్యారు. సిద్దిపేట అర్బన్ మండలంలోని ఎన్సాన్‌పల్లి ఎంపిటిసిగా కొనసాగిన నాగుల స్రవంతి ప్రశాంత్‌గౌడ్,భారీ మెజారిటీ సాధించి ఎన్సాన్‌పల్లి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. సిద్దిపేట రూరల్ మండలంలోని పుల్లూర్ ఎంపిటిసి కుంచం లత వెంకట్ పుల్లూరు గ్రామ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. నారాయణరావుపేట మండలం ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన కుంభం లక్ష్మి గ్రామ సర్పంచ్ నుండి గత ఎన్నికల్లో జడ్‌పిటిసిగా కొనసాగి రిజర్వేషన్ కలిసి రావడంతో రెండవసారి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. నారాయణరావుపేట మండలం గుర్రాలగొంది ఎంపిటిసి ఆకుల హరీష్ సతీమణి ఆకుల స్వప్న గ్రామ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు.

## భద్రకాళీ సన్నిధిలో..

ప్రజాపక్షం/రఘునాథపల్లి: ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొందిన రఘునాథపల్లి నూతన ఉప సర్పంచ్, వార్డు సభ్యులందరు కలిసి మంగళవారం మాజీ జెడ్పీటీసీ బొల్లం మణికంఠ (అజయ్) ఆధ్వర్యంలో వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ద్యావర యాకయ్య, వార్డు సభ్యులు యాద రాములు, కృష్ణ, చంద్రమ్మ, జాలయ్య, శ్రీనివాస్, అనిత, సోమక్క, మహేందర్, రాధ, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మినరసింహస్వామి గుట్ట చుట్టూ గిరిప్రదక్షిణ

### భక్తపరవశం

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: మండల కేంద్రమైన జఫర్‌గఢ్‌లో పడమర కొండ చుట్టూ మంగళవారం స్వాతి నక్షత్రంలో వివిధ గ్రామాలకు చెందిన 100 మంది భక్తులు గిరి ప్రదక్షిణ చేశారు. జఫర్‌గఢ్ పడమర కొండపై శ్రీలక్ష్మి నరసింహస్వామి సతీసమేతుడై వెలిసియున్నాడు. ప్రతి నెల వచ్చేటటు వంటి స్వాతి నక్షత్రం రోజున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి విచ్చేసే భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతున్నట్లు భక్తులు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని పాతూరులో గల బైరాగి ఆంజనేయస్వాకి భక్తులు చందనం వేయించడం జరిగిందని అర్చకులు వెంకన్న చార్యులు తెలిపారు. ఈ గిరి ప్రదక్షిణ చేపట్టిన భక్తులకు కరీంనగర్‌కు చెందిన దేవులపల్లి దాస్ కుటుంబ సభ్యులు అన్నప్రసాద కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# కేంద్రాల వద్ద పోలింగ్ సామాగ్రి పరిశీలన




ప్రజాపక్షం/హనుమకొండ : గ్రామ పంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు శివకుమార్ నాయుడు పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను మంగళవారం పరిశీలించారు. హనుమకొండ జిల్లాలోని నడికూడ, శాయంపేట, ఆత్మకూర్ మండల కేంద్రాలలో డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల వద్ద ఎన్నికల సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేస్తుండగా పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు, మైక్రోఅబ్జర్వర్లతో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు శివకుమార్ నాయుడు సమావేశమై పోలింగ్, కౌంటింగ్ సంబంధించిన అంశాలపై సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఆత్మకూర్ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి నిర్మల, శాయంపేట ఎంపీడీవో ఫణి చంద్ర, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, నడికూడ ఎంపీడీవో రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బాంసెఫ్ జాతీయ మహాసభలకు తరలిరండి

### బాంసెఫ్ జాతీయ ప్రచారకులు చెన్నయ్య



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : బహుజన సమాజ సంఘ పరివర్తన, సామాజికన్యాయం, బహుజన రాజ్యాధికారం పోరాటం చేస్తున్న బాంసెఫ్, రాష్ట్రీయ మూలనివాసి సంఘ్ ల 42వ జాతీయ మహాసభలకు బహుజన సమాజం పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని బాంసెఫ్ జాతీయ ప్రచారకులు పిలుపునిచ్చారు. ఒడిస్సా రాష్ట్రం కటక్ నగరం, బారబతి స్టేడియం వద్ద ఈ నెల 26, 27 రెండు రోజుల పాటు జరుగు 42వ జాతీయ మహాసభల కరపత్రాలను మంగళవారం హనుమకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో ఆవిష్కరించి మాట్లాడారు. వెనుకబడిన తరగతుల కులాల జనగణనతో పాటు దేశంలో మెజార్టీ సమాజమైన బహుజన సమాజం ఎదుర్కుంటున్న పలు సమస్యలపై జాతీయ మహాసభలో చర్చ జరుగుతుందని ఆయన అన్నారు. ఒక్కటిగా కలిసి నడిచే బహుజన సమాజాన్ని చీల్చే కుట్రలపై, జనాభా దామాషాపై రిజర్వేషన్లు కల్పించడం, సంచార జాతులను గుర్తించాలని, ప్రభుత్వ రంగాలను ప్రైవేట్ పరం చేసి బహుజన వర్గాల ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కొల్లగొట్టడం లాంటి పలు సామాజిక అంశాలపై చర్చించి బహుజన సమాజాన్ని స్వతంత్ర రాజకీయ శక్తిగా తీర్చిదిద్దడమే బాంసెఫ్ లక్ష్యమని ఆయన అన్నారు. భారతీయ విద్యార్థి మోర్చా జాతీయ నాయకుడు బట్టు శ్రీధర్,ఐఎల్ పిఎ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల భాస్కర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయిని నరేందర్, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అవిలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లయ్య, జిల్లా నాయకులు రవీందర్, బిఎంఎం నాయకులు మణితేజ, న్యాయవాదులు చిల్ల రాజేంద్రప్రసాద్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు

### -జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

ప్రజాపక్షం/శివ్వంపేట : మూడవ విడుత గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా 750 మంది పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం శివ్వంపేట జేకే ఫంక్షన్‌హాల్‌లో పోలీసు సిబ్బందికి నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించినట్లు ఆయన తెలిపారు. మూడవ విడుత ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసుల అదికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా ఎన్నికలను నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మండలాలను మొత్తం 40 రూట్లుగా విభజించి బందోబస్తు ఏర్పాటు చేశామని, ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే స్పందించేందుకు రూట్ మొబైల్ పార్టీలు, ఇన్స్పెక్టర్ల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్, డీఎస్పీల ఆధ్వర్యంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఆయా పోలీస్‌స్టేషన్ పరిధిలోని రూట్లు, వాటి పరిధిలో ఉన్న గ్రామాలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, అక్కడ నియమించిన పోలీసు అధికారుల వివరాలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాల వద్ద పాటించాల్సిన నియమాలను వివరించారు. ఎన్నికల సమయంలో సమస్యలు సృష్టించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, పోలింగ్ రోజు నుంచి కౌంటింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల వద్ద సెక్షన్ 163 అమల్లో ఉంటుందని, పోలింగ్ కేంద్రాల చుట్టు 200 మీటర్ల పరిధిలో అనవసర వ్యక్తులను అనుమతించకూడదని సిబ్బందిని ఎస్పీ ఆదేశించారు. ఓటర్లు, సెల్‌ఫోన్లు, వాటర్‌బాటిళ్లు, ఇంక్ బాటిళ్లు, ఇతర హానికర వస్తువులు తీసుకురాకుండా క్షున్నంగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ఊరేగింపులు, ర్యాలీలు నిర్వహించేందుకు ఎలాంటి అనుమతులు లేవని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్‌గౌడ్, సీఐ రంగకృష్ణ, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ సందీప్‌రెడ్డి, ఆర్‌ఐ శైలందర్, ఎస్‌ఐలు మధుకర్‌రెడ్డి, శివానందం, సుబాష్‌గౌడ్, నారాయణ, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

### నాతి అంజమ్మ లక్ష్మా గౌడ్ వెల్లడి

ప్రజాపక్షం/నిజాంపేట్: గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని, ప్రతి సమస్యను నా ఇంటి సమస్యల భావిస్తానని నూతన సర్పంచ్ నాతి అంజమ్మ లక్ష్మా గౌడ్ అన్నారు. నిజాంపేట మండలం నస్కల్ గ్రామంలో ఎల్లమ్మ దేవాలయం వద్ద గౌడ సంఘం, కౌండిన్య యూత్ ఆధ్వర్యంలో గణసన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న రోజుల్లో నస్కల్ గ్రామాన్ని నిజాంపేట మండలంలోని ప్రథమ స్థానంలో అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో బస్సు సమస్యను ముందుగానే స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు దృష్టికి తీసుకువెళ్లాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యే స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారని త్వరలోనే బస్సు సౌకర్యం ఈ గ్రామాలకు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న తన సమస్యగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తనపై నమ్మకం ఉంచి ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు, కుల సంఘం సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పాతూరి రామాగౌడ్,ఉపాధ్యక్షుడు బక్కన్న గారి లింగం గౌడ్, మాజీ అధ్యక్షులు తీగల ఎర్రగౌడ్, గౌడ సంఘం పెద్దలు సభ్యులు, కౌండిన్య యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్‌లకు సన్మానం

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: మండలంలో మొదటి విడత ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్‌లను ఘనంగ సన్మానించారు. మంగళవారం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు, జగదేవ్‌పూర్ సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో నూతన సర్పంచ్‌లు రాచమల్ల ఎల్లేశ్, స్రవంతి వెంకట్,ఆలేటి కవితలోలకర్‌రెడ్డి, బత్తిని రాజుగౌడ్, రజిత పరశురాం,సంధ్య శ్రీనివాస్,పోసన్‌పల్లిరాజు, ధినరాజ లింగం, రజిత అశోక్ తదితరులను సన్మానించారు. గ్రామ ప్రజల ఆకాంక్ష మేరకు అభివృద్ధికి పెద్దపీట వేయాలని శ్రీనివాస్‌గౌడ్ సూచించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: మండల పరిధిలోని అలిరాజిపేటలో అనారోగ్యంతో మృతి చెందిన భాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. గ్రామానికి చెందిన పసుల జోజి(75) మంగళవారం మృతి చెందిన సమాచారం మేరకు నూతన సర్పంచ్ రాచమల్ల ఎల్లేశ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5వేలు నగదు అందజేశారు. అలాగే దౌలాపూర్ గ్రామంలో మూడు రోజుల క్రితం గుండె పోటుతో మృతి చెందిన అన్నమైన భిక్షపతి కుటుంబ సభ్యులను గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కేసమైన మహేందర్ పరామర్శించారు. బియ్యం అందజేశారు.

## 20న నూతన సర్పంచ్‌లు బాధ్యతలు స్వీకరణ

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: గ్రామ పంచాయితీల గ్రామ పంచాయితీల నూతన పాలక వర్గం ఈ నెల 20 ప్రమాణ స్వీకారం అనంతరం బాధ్యతలు స్వీకరించనున్నట్లు ఎంపిడిఓ రాంరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలో 25 గ్రామ పంచాయితీలలో సర్పంచ్‌లతో పాటు పాలక వర్గం సభ్యుల బాధ్యతల స్వీకరణకు స్థానిక కార్యదర్శులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసే విధంగా ఆదేశాలు జారి చేసినట్లు ఆయన తెలిపారు

### బీమా చేయండి..ధీమాగా ఉండండి

### బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్

ప్రజాపక్షం/అల్లాదుర్గం: ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా చేయండి కుటుంబానికి ఆసరాగా ఉండండి అల్లాదుర్గం గ్రామానికి చెందిన కుమ్మరి రాములు ఎస్బిఐ బ్యాంకులో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి స్కీం కింద సంవత్సరం కు 436 రూపాయలు ఇన్సూరెన్స్ చేశాడు. ఇటీవల అనారోగ్యంతో ఆయన మరణించడంతో ఆయన భార్య మంజుల కు ఎస్బిఐ మేనేజర్ ప్రవీణ్ కుమార్ మంగళవారం 2 లక్షల రూపాయల చెక్కు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా చేసి కుటుంబానికి ఆసరాగా ఉంటుందన్నారు. పేద ప్రజలకు ఈస్కీము ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఫీల్డ్ ఆఫీసర్ నవీన్ కుమార్, అకౌంటెంట్ అజం సీఎస్పి నవీన్ కుమార్ సిబ్బంది ఉన్నారు.

## సరస్వతి విద్యాపీఠం నిర్మాణానికి భూమి దానం



ప్రజాపక్షం/అల్లాదుర్గం: శ్రీ సరస్వతి విద్యాపీఠం పాఠశాల నిర్మాణానికి దాత తాన్లే బాలాజీ 10 గంటల భూమిని విరాళంగా ఇచ్చారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని ఐ.బి చౌరస్తాలో సరస్వతి శిశు మందిర్ పాఠశాల నిర్మాణానికి గ్రామ పెద్దలు సమక్షంలో మంగళవారం పురోహితులు ప్రవీణ్ శర్మ భూమి పూజ నిర్వహించారు. సందర్భంగా సమావేశం నిర్వహించి పాఠశాల నిర్మాణానికి కార్యాచరణ, ప్రణాళిక, తదితర అంశాలపై చర్చించారు. విద్యాపీఠం సంఘటన కార్యదర్శి పథకమూరి శ్రీనివాసరావు, సంగారెడ్డి విభాగ్ ప్రముక్ జై మహేందర్ రెడ్డి, మండల నాయకులు శేషారెడ్డి, కంచరి బ్రహ్మం, మద్దూరి సురేష్ గౌడ్, బలరాం, బేతయ్య, కాల రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### ఎస్ఐ బి.సౌజన్య




**ప్రజాపక్షం/బెజ్జంకి :** మండలంలో ఎన్నికలు ముగిసిన ఎన్నికల కోడ్ అమలులో ఉందని ఎవరైనా కోడ్‌ను ఉల్లంగిస్తే వారిపై చట్ట పరమైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ బి.సౌజన్య హెచ్చరించారు.మంగళవారం వారు మాట్లాడుతూ మండలంలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు, ప్రజలు ప్రచారాలు, ర్యాలీలు చేయడం, డీజేలు పెట్టడం,టపాసులు కాల్చడంతో పాటు అవాంచనయ సంఘటనలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి ఎలక్షన్‌ను దృష్టిలో ఉంచుకుని బంధాలను పాడు చేసుకోకుండా అందరు సోదర భావంతో కలిసి ఉండాలని అన్నారు.

## దాచారాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతా



**ప్రజాపక్షం/బెజ్జంకి:** దాచారం గ్రా మాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చి దిద్దుతానని నూతన సర్పంచ్ బైర మానస సం తోష్ తెలిపారు. పంచాయితీ ఎన్నికల్లో గ్రామ ప్రజలు తమపై ఉన్న నమ్మకంతో అవకాశాన్ని కల్పించి ఐదు వందల పై చీలుకు ఓట్ల మెజారీటీతో ఘన విజయాన్ని అందించారని అన్నారు. అందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ గ్రామానికి సేవకుడిలా పని చేస్తానని అన్నారు.స్థానిక ఎంఎల్‌ఏ డా.కవ్వంపల్లి సత్యానారాయణ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుంచుతూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.

## గ్రామాభివృద్ధికి పెద్దపీట

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లలో చిన్నకోడూరులో ఇంతవరకుముదిరాజ్ సర్పంచ్ దక్కలేదని.. మాజీ మంత్రి హరీష్‌రావు, ప్రజల సహకారంతోనే ముదిరాజు బిడ్డ ఇట్టబోయిన శ్రీనివాస్ సర్పంచ్‌గా గెలుపొందారని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం చిన్నకోడూరు మండల కేంద్రంలో పెద్దమ్మ ఫంక్షన్ హాల్‌లో నూతన సర్పంచ్ ఇట్టబోయిన శ్రీనివాస్‌ను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.జంగిటి శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని వర్గాల సహోకారంతో గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలన్నారు. సర్పంచ్ ఇట్టబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్‌రావు సహకారంతో చిన్నకోడూరు మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తానన్నారు.

# క్రమశిక్షణకు మారుపేరు కాంగ్రెస్

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండలం కల్వకుంట్ల గ్రామం లో మంగళవారం రోజున మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అబద్ధపు ప్రచారాలు చేస్తున్న బీఆర్ఎస్ 9 వేల కోట్ల రుణమాఫీ ఎగొట్టారు.10 సం॥ సొంత విమానాలు లక్షల కోట్లు దోచుకున్నారు. 200 రైస్మిల్లలో 50 బిఆర్ఎస్ వాళ్ళ ప్రజలనుదోచుకోవడమే బిఆర్ఎస్ పని అయ్యిందన్నారు. వందల కోట్లు ఒక్క జిల్లాలోనే దోచుకున్నారు అని బియ్యబెట్టారు. టిఆర్ఎస్ పాలనలో తండాల్లో రోడ్డు లేని దుస్తితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తండాలలోఎన్నో రోడ్లు వేశామన్నారు. క్రమ శిక్షణకు మారు పేరు కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఉమ్మడి జిల్లాలో తిరిగి చూస్తే ఇందిరమ్మ ఇళ్లు ప్రతి గ్రామంలో కనిపిస్తున్నా అన్నారు. సోనియా గాంధీ పిఎం కాక ఇతరులకు అవకాశం ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. ఓ ఛానెల్ పై దాడి హీనమైన చర్య సోషల్ మీడియాల వల్ల మంచి మీడియాకు చెడ్డపేరు వస్తుందన్నారు. మెదక్ జిల్లాఏడుపాయల కు ఏ ముఖ్యమంత్రి రాలేదు కానీ, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చాడు అని తెలిపారు.

# ఎమ్మెల్యే కడియంను కలిసిన సర్పంచ్‌లు

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ఇటీవల జరిగిన మొదటి విడుత గ్రామ పంచాయితీ ఎన్నికలలో గెలుపొందిన మండలంలోని నిడిగొండ, ఇబ్రహీంపురం, కంచనపల్లి, శివాజీనగర్, మల్లంపల్లి, గబ్బెట, దాసన్నగూడెం, వెల్ది, జాఫర్‌గూడెం, మండెలగూడెం, యాపలగడ్డ తండాలకు చెందిన కాంగ్రెస్ పార్టి సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు అంతా కలిసి మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి ఆధ్వర్యంలో హన్మకొండలోని మాజీ మంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి కడియం ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎంపికైన వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులను ఆయన అభినందించడం జరిగింది. జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోనాసి క్రాంతి కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్ యాదవ్, నిడిగొండ పీఏసీఎస్ చైర్మన్ నరసింహారెడ్డి, నాయకులు పుల్లయ్య, సిద్దేశ్, తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని పరీక్షగా స్థానిక పోరు అభ్యర్థుల భవితవ్యం

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** మహాదేవపూర్ మండలంలో మూడో విడత పంచాయతీ ఎన్నికల పోరు మంగళవారం చివరి అంకానికి చేరుకోగా బుధవారం జరిగే స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులు తమ భవితవ్యం తేల్చుకోనున్నారు. మండలం లోని 18 గ్రామ పంచాయతీల పోరులో 56 మంది అభ్యర్థులు సర్పంచ్ బరిలో పోటీ పడుతుండగా వార్డులకు 347 మంది రంగంలో నిలిచారు. ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో నామినేషన్ల ప్రారంభంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కగా రంగంలో నిలిచిన అభ్యర్థుల పోటాపోటీ ప్రచారపర్వంలో ఓటర్లను దేవుళ్ళుగా ప్రాధేయపడుతూ గెలుపు కోసం జిమ్మిక్కులు సాగించారు.

## నీటి సరఫరా, పారిశుద్ధ్య సమస్యలపై వినతి

**ప్రజాపక్షం/ పటాన్‌చెరు :** ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని వివేకానంద కాలనీలో నెలకొన్న తాగునీటి కొరత తీవ్రమైన పారిశుద్ధ్య సమస్యలపై మున్సిపల్ కమీషనర్ వెంకట కిషన్ కు కాలనీ వాసులు వినతి పత్రం అందజేశారు. వీరు ఈ వినతి పత్రంలో ప్రస్తుతం ఐదు రోజులకు ఒకసారి మాత్రమే తాగునీటి సరఫరా జరుగుతుండంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. కనీసం రెండు రోజులకు ఒకసారి అయినా నీటి సరఫరా జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని వారు మున్సిపల్ కమీషన్ ను కోరారు. అదే విధంగా కాలనీలో మురుగు నీటి పారుదల వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తూ దుర్వాసన వెదజల్లుతోందని పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు అనారోగ్యానికి గురై ఆసుపత్రుల పాలవుతున్నారని వినతి పత్రంలో వివరించారు. కాలనీలో రోడ్లపైన ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు అధికంగా పెరిగిపోయాయని వాటిని వెంటనే తొలగించాలని కాలనీ వాసులు కోరారు.
అలాగే బ్లీచింగ్‌పౌడర్ చల్లడం శానిటైజేషన్ కార్యక్రమాలు క్రమం తప్పకుండా నెలకు ఒకసారి నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై సానుకూలకంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్ తగిన చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చినట్లు కాలనీ వాసులు తెలిపారు.

## 150 పంచాయతీలకు 587మంది అభ్యర్థులు

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లాలో మూడవ విడుత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. జిల్లాలో మూడవ విడుత ఎన్నికల్లో 9 మండలాల పరిధిలో అక్కెన్నపేట,దూల్మిట్ట, హుస్నాబాద్, కోహెడ, చేర్యాల, కొమురవెల్లి. మద్దూరు. కొండపాక, కుకునూర్ పల్లి 9 మండలాల పరిధిలో 150 గ్రామపంచాయతీలకు పోలింగ్‌కు సర్వం సిద్ధం చేశారు. 9 మండలాల పరిధిలో 163 గ్రామపంచాయతీలకు 13 గ్రామపంచాయతీలు ఏకగ్రీవమైనాయి. 1432 వార్డు సభ్యులకు 249 సభ్యులకు ఏకగ్రీవమైనాయి. 9 మండలాల్లో 150 సర్పంచ్ స్థానాలకు, 1132 వార్డు సభ్యులకు 3308 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. 9 మండలాల పరిధిలో 2.13.327 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 1.08.059 మహిళలు, 1.05.265 పురుషులు, ఇతరులు 3 గురు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. సిద్దిపేట జిల్లాలో మూడవ విడుతలో 163 గ్రామపంచాయతీలకు 1432 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు.

# పిండి గిర్ని ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి జిల్లా పిండి గిర్ని అసోసియేషన్ నూతన కమిటీని మంగళవారం నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల్లో అధ్యక్షులుగా పోచు ప్రభాకర్, ఉపాధ్యక్షుడిగా బుచ్చిరెడ్డి ఎన్నికైయ్యారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో నూతన కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ, పెరిగిన విద్యుత్ చార్జీలు, రిపేర్ చార్జీలు, గిర్ని వస్తువుల ధరలు పరిగణలోకి తీసుకొని అన్ని రకాల పిండి, పసుపు, కారం, గ్రైండింగ్ ధరలను పెంచడం జరిగిందని ఈ సమావేశానికి సహకరించిన సభ్యులందరికీ కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. పెంచిన ధరలకు అనుగుణంగా పిండి పట్టాలని నియమాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే జరిమానా విధించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ సమావేశంలో పిల్లలమర్రి సదానందం, జక్కం శేఖర్, గుజ్జ ఆగారావు, గోపిరెడ్డి, కిరణ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గండ్రను కలిసిన సర్పంచ్‌లు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి తెలిపారు.మంగళవారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన భూపాలపల్లి మండలం ఎస్ఎం కొత్తపల్లి గ్రామ నూతన సర్పంచ్ ఎల్లగొండ పద్మ తిరుపతి, వార్డు మెంబర్లు, గణపురం మండలం సీతారాంపురం గ్రామ సర్పంచ్ తోట రాకేష్, వార్డు మెంబెర్స్ గుండు సుభాష్, జంజర్ల సుభద్ర శ్రీను, ఎంకటి దేవేందర్ తదితర సర్పంచ్ వార్డు సభ్యులను, గెలుపు కొరకు కృషి చేసిన వారిని మాజీ ఎమ్మెల్యే గండ్ర శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎం కొత్తపల్లి గ్రామ సర్పంచ్ ఎల్లగొండ పద్మ తిరుపతి, మారేపల్లి సూర్య ప్రకాష్, ఎల్లగొండ సతీష్, దండ్రే రణపతి, మర్రి అశోక్, మాజీ ఎమ్మెల్యే గండ్ర సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మండల, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కావేరి విశ్వవిద్యాలయానికి 'తెలంగాణ బెస్ట్ యూనివర్సిటీ అవార్డు

**ప్రజాపక్షం/గజ్వేల్:** సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం గౌరారం శివారులోని కావేరి యూనివర్సిటీకి తెలంగాణ బెస్ట్ యూనివర్సిటీ అవార్డు దక్కింది. న్యూఢిల్లీలో మంగళవారం జరిగిన వెటరన్ ఇండియా ఆధ్వర్యంలో కావేరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రవీణ్ రావు అత్యుత్తమ, ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యూనివర్సిటీ ప్రదర్శించిన జాతీయత, దేశభక్తి, దేశ నిర్మాణంలో అకాడమిక్స్ ద్వారా చూపిన శ్రేష్ఠత, యువ సాధికారత, నాయకత్వం, సమాజ సేవ, విలువల ఆధారిత విద్యా కార్యక్రమాలు చేపట్టడంతో ఈ గొప్ప అవార్డు లభించిందని తెలిపారు. కాగా కావేరి యూనివర్సిటీ నిరంతరం జాతీయ ఐక్యత, దేశభక్తి విలువలను ప్రోత్సహించడం, విలువల ఆధారిత, రూపాంతరకర విద్యంనదించడం, యువతను నాయకత్వం, సమాజ భాగస్వామ్యంతో అధికారీకరించడం, సాంప్రదాయ అకాడమిక్స్ ఆధునిక సంస్థలు నిర్మించడం కొనసాగిస్తుందని, ఈ అవార్డు లభించడం మరింత బాధ్యత పెంచిందని, విద్యార్థులను దేశ నిర్మాతలుగా తీర్చిదిద్దే మా మిషన్‌ను కొనసాగించేందుకు ప్రేరణ నిస్తోందని ఛాన్సలర్ జీవి భాస్కర రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాక్ చైర్మన్ డాక్టర్ అనిల్ సహస్ర బుద్దె, సెంట్రల్ మినిస్టర్ ఆఫ్ స్టేట్ (డిఫన్స్) సంజయ్ సేథ్, ఏఐసీటిఈ చైర్మన్ టీజీ సీతారాం, ఏఐయూ చైర్మన్ వినయ్ కుమార్ పాటక్, యూనివర్సిటీ రిజిస్ట్రార్ శ్రీనివాసులు, డైరెక్టర్ హర్ష పొలసాని, డీన్లు డాక్టర్ కొండా శ్రీనివాస్, డాక్టర్ ప్రతాప్ కుమార్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.



# 1160 మంది సిబ్బందితో కట్టదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** మూడవ విడత స్థానిక ఎన్నికలలో భాగంగా సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని 8 మండలాలో 207 గ్రామ పంచాయతీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ తెలియజేశారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రకాల భధ్రత ఏర్పాట్లను చేయడం జరిగిందని సమస్యాత్మక సెన్సిటీవ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి నిఘా కట్టుదిట్టం చేయడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలు వివిద పార్టీలకు చెందిన నాయకులు ఎన్నికల పవర్తన నియమావళిని కచ్చితంగా పాటిస్తూ ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా మీ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు. సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల విధులలో అప్రమత్తంగా ఉండి ఏ చిన్న సమస్యల తలెత్తెనా వెంటనే సీనియర్ అధికారులకు సమాచారం అందించాలే కాని ఏలాంటి తొందరపాటు నిర్ణయాలను తీసుకోకూడదన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా పారదర్శకంగా జరిగేందుకు అన్ని శాఖలతో సమన్వయంతో పని చేయాలన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయిన తరువాత తిరిగి డీఆర్పీ సెంటర్‌కు వచ్చే వరకు పోలింగ్ సిబ్బందికి బ్యాలెట్ బ్యాక్స్‌లకు రక్షణ కల్పించాలని సిబ్బందికి సూచించడం జరిగింది.